

అవధానుల సుధాకర రావు

# మహావృక్షం

అతని పేరు – పిశ్రీహరి.

పి – ఫర్ పిసినారి అంటుంటారు మా ఆఫీసు వాళ్ళంతా.

అందులో అతిశయోక్తిగాని, అసత్యంగాని ఏమీ లేదని ఎవరైనా ఒప్పుకోవలసిందే.

ఆ 'నిక్‌నేమ్'కి తగ్గట్టుగానే వుంటుందతని వాలకం, వగైరాను.

నెలకోసారి మాత్రమే గెడ్డం గీస్తాడు.

'ఇస్త్రీ'కినోచుకోని సాదా, సీదా దుస్తులు, కాళ్ళకి అరిగిపోయిన 'స్లిప్పర్లు', తైలసంస్కారానికి తిలోద కాలిచ్చిన తల వెంట్రుకలు.

అదేం మనిషో – జలుబు, జ్వరం లాంటి వాటిని అస్సలు లెక్కచెయ్యడు. దగ్గు ప్రాణం తీస్తున్నా – 'సిరప్' కొని తాగుదామనుకోడు. అతని మొండితనానికి భయపడి, చివరికి వ్యాధులే విరోధం ప్రకటించాయతనితో.

నేను విజయనగరం 'బ్రాంచి'లో జాయినయిన మొదటి రోజే, 'రిజిస్టర్'లో సంతకం చేస్తుండగా, అతను ఎదురుపడ్డాడు. చొరవగా పలకరించేడు. పరిచయం చేసుకుని, నా గురించి అడిగి తెలుసుకున్నాడు.

మళ్ళీ ఓ గంటసేపటికే నా సీటు దగ్గరకొచ్చి – "గురూజీ! నాకు అర్జంటుగా 'మనీ' కావాలి. ఓ రెండు, మూడొందలు. సర్దగలరా...?" అనడిగేడు.

మనిషికంటే ముందు చెమటవాసన ప్రవేశించిందా గదిలోకి. నా ముఖంలో దాచినా దాగని ఏవగింపు. పరిచయమై ఓ గంటన్నా కాలేదు. అప్పుడే అప్పడిగేంత అప్తుడెలాగయ్యాడు?

"పర్లేదులెండి. ఇంకోచోట 'ట్రై' చేస్తాను..." అనేసి హడావుడిగా వెళ్ళిపోయాడు.

ఆ రోజు 'లంచ్ టైమ'ప్పుడు – మా వాళ్ళకి ఓ ఉత్తరమ్ముక్క రాసిపడేద్దామని పోస్టాఫీసుకి వెళితే, అక్కడ దర్శనమిచ్చేడు శ్రీహరి, ఎవరికో 'ఎం.ఓ.' చేస్తూ.

"అప్పు తీసుకుని మరీ డబ్బు పంపుతున్నారు. మీ 'పేరెంట్సు'కా?' అనడిగేను. నా దగ్గర వుండి కూడా, అతనడిగినప్పుడు ఇవ్వనందుకు ఫీలవుతూ.

సమాధానంగా అతను – ఓ 'పేపర్ కటింగ్'ని చూపించేడు. అందులో ఓ విజ్ఞప్తి.

"మృత్యుముఖంలో వున్న తన భర్తకి అత్యవసరంగా గుండె ఆపరేషన్ జరిగితేనే బ్రతుకుతాడని, అందుకుగాను ఓ పాతికవేల రూపాయలు ఖర్చవుతుందని, దయగల ధర్మాత్ములు మానవతా దృక్పథంతో ధనసహాయం చేసి, తన సౌభాగ్యం నిలబెట్టమ"ని ప్రార్థిస్తూ, ఓ నిరుపేద స్త్రీ పత్రికా ముఖంగా చేసుకున్న విన్నపం అది.

అందుకు స్పందించి, మూడొందలు పంపేడు శ్రీహరి.

ఆ సంఘటనతో శ్రీహరి గురించి చాలా తెలుసుకున్నాను నేను.

అతను శ్రమజీవి కూడా. ఇతరుల కోసం ఎంత కష్టపడతాడో చెప్పడానికి – అతను నాకు చేసిన సాయమే ఉదాహరణ.

మాకో మంచి ఇల్లు వెదికిపెట్టాడు. పిల్లలకి స్కూల్లో సీట్లు సంపాదించిపెట్టాడు. గ్యాస్ కనెక్షను, రేషను కార్డు ఇప్పించేడు.

అతనో ఆదర్శవాది కూడా. ఖర్చులు కూడా తనే భరించి, ఓ పేదింటి పిల్లని పెళ్ళాడాడు.

## రెండు రూబుళ్ళు

ఒక రోజున రష్యాలో ఓ మహిళ రైల్లో నుంచి స్టేషన్లో దిగి, ప్లాట్ ఫారమ్‌పై నిలబడి అటూ ఇటూ చూడసాగింది. ఆమె ఒక అత్యవసర సమాచారాన్ని అక్కడకు దగ్గర్లో వున్న ఒక వ్యక్తికి పంపవలసి వుంది. రైలు ఆ స్టేషన్లో పది నిమిషాలు మాత్రమే వుంటుంది.

అంతలో ఆమెకు ఓ వ్యక్తి కనిపించాడు. అతను చౌకబారు దుస్తులు ధరించి, పేదవాడిలా వున్నాడు. ఆ ప్లాట్ ఫారమ్ మీద తిరుగుతున్నాడు అతడు. ఆ వ్యక్తి దగ్గరకు రాగానే, "ఈ ఉత్తరాన్ని ఇక్కడకు దగ్గర్లో వున్న హోటల్లో ఇవ్వు. నీ శ్రమకు రెండు రూబుళ్ళు ఇస్తాను" అంది.

ఆ వ్యక్తి ఉత్తరాన్ని తీసుకుని హోటల్లో అందజేసి, తిరిగి వచ్చి ఆమెను కలుసుకున్నాడు. తాను వాగ్దానం చేసిన ప్రకారం రెండు రూబుళ్ళను అతనికి ఇచ్చిందామె. అతను డబ్బు తీసుకుని కొద్ది దూరం వెళ్ళిన తరువాత ఆమెకు హఠాత్తుగా తాను పొరపాటు పడినట్టు జ్ఞాపకం వచ్చింది. ఆ వ్యక్తి తనకు తెలిసిన వాడే. వెంటనే వెళ్ళి ఆయనకు క్షమాపణ చెప్పింది. "మీరు మామూలు కూలిమనిషి అనుకుని రెండు రూబుళ్ళను ఇచ్చాను. దయచేసి ఆ డబ్బు తిరిగి ఇస్తారా" అని సిగ్గుపడుతూ అడిగింది.

"మేడమ్! నేను, మీరు చెప్పిన ప్రకారం చేసిన పని మీకు తృప్తిగా లేకపోతే, ఇకముందు నాకు ఏ పనీ అప్పగించకండి. అయితే నేను పనిచేసిన సంపాదించిన డబ్బును మాత్రం తిరిగి ఇవ్వమని అడక్కండి!" అంటూ ఆయన వెళ్ళిపోయాడు. ఇంతకూ ఆయన ఎవరో కాదు లియోటాల్‌స్టాయ్!

– కొడిమెల శ్రీరామమూర్తి

ఒక అమ్మాయి పుట్టడంతోనే సంతానానికి 'ఫుల్ స్టాప్' పెట్టాడు.

'ఇదెక్కడి విడ్డూరం?' అని నలుగురూ ఆక్షేపణగా అనుకుంటుంటే – "అధిక జనాభా సమస్య తీరాలంటే – కుటుంబానికి ఒక్క సంతానమే వుండాలి" అంటూ తన వాద వినిపించేడట.

* * *

రవీంద్ర అనే మా 'కొలీగ్' హఠాన్మరణం చెందాడు. రెండు నెలల క్రితం ఆఫీసులో 'కోపరేటివ్ లోన్' తీసుకున్నాడు. శ్రీహరి అందుకు 'ష్యూరిటీ' ఇచ్చివుండడంతో – ఆ బాకీ అతని నెత్తిమీద పడింది.

"పాపం... మధ్యలో నీకా నష్టం....?" అని ఎవరో సానుభూతి చూపి, ఆ డబ్బు రాబట్టుకునే మార్గం గురించి సలహా చెప్పబోగా –

"తప్పు మాస్టారూ! అలా అనుకోవడం అమానుషత్వమే అవుతుంది. పాపం... రవీంద్రగారి అకాలమరణం వల్ల, ఆయన 'ఫ్యామిలీ'కి జరిగిన అపారనష్టంతో పోలిస్తే – నా మీద పడ్డ ఈ భారం 'అప్త్రాల్' కాదూ...?

అతని తాలూకు పదిహేను వేల రూపాయిల బాకీని – నేనే తీర్చివేస్తాను.." అంటూ సమాధానమిచ్చేడట.

అతని స్థానంలో ఇంకెవరున్నా – రవీంద్రకి 'ష్యూరిటీ' ఇచ్చినందుకు నిద్రాహారాలు మాని, కృంగి కృశించి చచ్చేవారు.

పాపం... శ్రీహరి! ఎంత పెద్ద మనసు!

అతను పిసినారా...?

డబ్బే సర్వస్వం అనుకునే లోభి మనిషని – లోకం వేలెత్తి చూపేది ఈ మంచి మనిషినా...?

* * *

మా ఆఫీసరుగారు ఆర్భాటంగా మద్రాసులో కొడుకు పెళ్ళి చేసుకునొచ్చి, ఇక్కడ 'రిసెప్షన్' ఏర్పాటుచేసారు. మా 'లీడర్సు' గిఫ్టు కోసం అందరి దగ్గరా చందాలు వసూలు చేయసాగేరు.

శ్రీహరి ఇవ్వడానికి నిరాకరించేడు.

"అవినీతితో ఇప్పటికే లక్షలు గడించాడాయన. ఇప్పుడు మరికొన్ని లక్షల కట్నం తీసుకుని కొడుకు పెళ్ళి చేశాడు. మనమంతా ఖరీదైన బహుమానం చదివించుకోడానికి – ఆయనేం ఘనకార్యం చేశాడని...?" అనేసి, అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

"మొత్తానికి భలే పిసినిగొట్టు మనిషి.." అందరూ ఏకగ్రీవంగా తీర్మానించేరు.

ఆ అవకాశం కోసమే నేను ఎదురుచూస్తున్నాను.

"అవును బ్రదర్స్! శ్రీహరి పరమ పిసినారి. డబ్బు ఖర్చు చెయ్యాలంటే అతనికి దుఃఖం.

మనలాగా చీటికీ, మాటికి టీ, కాఫీలు తాగడు. సినిమాలకి వెళ్ళడు. పేకాట జోలికి పోడు. గుళ్ళలో అర్చనలు, అభిషేకాలు చేయించడు.

మరి మనం చాలా గొప్పవాళ్ళం కదూ!

సినిమా టిక్కెట్టు 'బ్లాకు'లో కొంటాం! స్టార్ హోటళ్ళకి వెళ్ళి 'బేరర్'కి ఘనంగా టిప్పులు సమర్పించుకుంటాం!! సినీతారల 'సెక్సీ' బొమ్మల కోసం పుస్తకాలు కొనేస్తాం. జేబులో డబ్బుంటే చాలు – 'డ్రింకు పార్టీ'ల గురించి ఆలోచిస్తాం.

కాని, అతను...? ప్రతి పైసాని సరైన రీతిలో ఖర్చుపెడతాడు. ముష్టివాడికి రూపాయికి తక్కువ కాకుండా ధర్మం చేస్తాడు. ముక్కు, మొహం తెలియని వారికైనా సరే – సహాయం చేసే సహృదయుడు.

మనకీ, అతనికి ఓ తేడా వుంది.

ఎదుటి మనిషి అవసరం కనిపెట్టి – అధిక వడ్డీకి అప్పులిచ్చి, పెట్టెలు నింపుకుంటాం మనం; కాని అతను – సాటి మనిషి ఇబ్బందిలో వున్నాడంటే – తనే 'వడ్డీ'కి అప్పుతెచ్చి ఆదుకుంటాడు. చివరికా మనిషి అప్పు తీర్చినా – వడ్డీ మాత్రం తనే కట్టుకుంటాడు – మన శ్రీహరి.

మనం మనుషులం. మామూలు మనుషులం.

కాని అతను – ఓ వృక్షం.


మంచితనం శాఖోపశాఖలుగా విస్తరించిన – 'మహావృక్షం'..."

వాడి, వేడి మిళితమైన నా వాగ్ధాటి వాళ్ళకు వాతలు పెట్టినట్లయింది కాబోలు – నిశ్శబ్దంగా ఒకరొకరే మొహం తప్పించేశారు.

◆

"స్పందించడమంటే సజీవమైన చైతన్యాన్ని కల్గి వుండటం. స్పందించగల చైతన్యం సహృదయమున్నప్పుడే వుండగలుగుతుంది. సహృదయం సంస్కారం లేనిదే రాదు. చక్కని సంస్కారం అలవడటానికి వున్న మార్గాలలో సాహిత్యం పఠనం ఒకటి."

– 'యువభారతి' నుండి



సేకరణ: డి.స్వాతి



## దీపావళి వచ్చింది! – కాని...

దీపావళి వచ్చింది! – కానీ,
దీపకాంతి ప్రసరించలేదు!
దీపావళి వచ్చింది! – కాని,
దీనజనత స్పందించలేదు!

ప్రమిదల నిండుగ చమురు లేక
ప్రకాశించెడు భాగ్యము లేక
కొద్ది క్షణములు మాత్రము వెలిగి
కొండెక్కుచున్నవి వత్తులు.

పంచదార, బియ్యము, గోధుమ,
పప్పు ఉప్పులు, నేయి నూనెల
ధరలు అందుబాటులో లేక
కరవయ్యె పిండి వంటకములు

వివిధములగు టపాసుల ధరలు
వినువీథి కెగబ్రాకు చుండగ,
బాల బాలికల యానందము
నేలగూలి మట్టి కరచినది.

అష్టదిశలను కదు దిట్టముగ
అలముకొన్న ప్రజా నాయకుల
స్వార్థమను ఘోర తిమిరావళి

సామాన్యజనుల పీడించుచు
సుఖ సంతోషమయ జీవన
సుమధుర కాంతినిచయమ్ములను
హరించి విజృంభణ మొనరించు
తరుణమ్మున కదు దైన్యముతో

నిత్య యౌవనోద్దీప్తమూర్తి
సత్యకాంతి సదన– అనుకీర్తి
యుగయుగమ్ములుగ నీధరిత్రి
నుద్దీపించిన పర్వలక్ష్మి

దీపావళి వచ్చింది! – కాని
దీపకాంతి ప్రసరించలేదు!
దీపావళి వచ్చింది! – కాని
దీనజనత స్పందించలేదు!

– భారతి